రామయ్యకు ముత్తంగి అలంకరణ

దుమ్ముగూడెం : లక్ష్మీనగరంలో అమ్మవారికి పూజలు చేస్తున్న భక్తులు

పర్ణశాల : సంతానలక్ష్మి అవతారంలో అమ్మవారు

రామయ్యకు నిత్యకల్యాణం జరిపిస్తున్న అర్చకుడు

భద్రాచలం, అక్టోబర్ 16 : భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో సోమవారం అంతరాలయంలోని మూలవరులకు బెంగుళూరు భక్తులు తయారుచేయించిన ముత్యాలు పొదిగిన తొడుగులను ధరింపజేశారు. ఈ ప్రత్యేక వస్త్రధారణతో సీతారామ, లక్ష్మణ మూర్తులు మరింత రమణీయంగా భక్తులకు దర్శనమిచ్చారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాత సేవ, ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్య పూజలు, నిత్య హోమాలు, నిత్య బలిహరణ తదితర కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం స్వామివారి నిత్య కల్యాణమూర్తులను బేడా మండపానికి తీసుకొని వచ్చి నిత్య కల్యాణం జరిపించారు. కల్యాణంలో పాల్గొన్న దాతలకు స్వామివారి ప్రసాదాలు, శేషవస్త్రాలను అందజేశారు.

సంతానలక్ష్మి అవతారంలో అమ్మవారు

పర్ణశాల, అక్టోబర్ 16 : పర్ణశాల పుణ్యక్షేత్రంలో జరుగుతున్న శరన్నవరాత్రి ఉత్సవాల్లో రెండోరోజు సోమవారం సంతానలక్ష్మిగా అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన అమ్మవారికి నూతన వస్త్రాలు అలంకరించారు. పూజా కార్యక్రమాల్లో అర్చకులు శేషకిరణ్ కుమాచార్యులు, అమరావది శ్రీకాంతచార్యులు, నరసింహాచార్యులు, సూపరింటెండెంట్ కిశోర్, గుమస్తా ప్రసాద్, సిబ్బంది రాము, శివ పాల్గొన్నారు.

శ్రీకామాక్షి అవతారంలో అమ్మవారు

దుమ్ముగూడెం, అక్టోబర్ 16 : శ్రీదేవీశరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రమైన లక్ష్మీనగరంలో కొలువైన శ్రీకనకదుర్గమ్మ అమ్మవారు రెండోరోజు సోమవారం శ్రీకామాక్షి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అర్చకులు అమ్మవారికి తెల్లవారుజామున విశేష పంచామృతాభిషేకాలు, ఉత్సవమూర్తులకు అభిషేకాలు నిర్వహించారు. అమ్మవారిని భక్తులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అర్చకులు రాజగోపాలచార్యులు, ఆలయకమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే కుంజా సత్యవతి హఠాన్మరణం

కుంజా సత్యవతి (ఫైల్)

భద్రాచలం, అక్టోబర్ 16 : భద్రాచలం మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కుంజా సత్యవతి(50) హఠాన్మరణం చెందారు. ఆదివారం రాత్రి సుమారు ఒంటిగంట ప్రాంతంలో గుండెనొప్పితో ఆమె ఇబ్బంది పడుతుండడంతో కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతిచెందారు. 2009లో వైఎస్సార్ ఆమెకు కాంగ్రెస్ టిక్కెట్ ఇవ్వడంతో సీపీఎంకు రాజీనామా చేసి కాంగ్రెస్ తరపున పోటీచేసి విజయం సాధించారు. వైఎస్సార్ మరణంతో ఆమె వైఎస్సార్‌సీపీలో చేరారు. అనంతరం బీజేపీలో చేరి 2018లో భద్రాచలం ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేసి ఓటమి చెందారు. అప్పటినుంచి బీజేపీలోనే ఉంటూ రాబోయే ఎన్నికల్లో బీజేపీ తరపున ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు సంసిద్ధంగా ఉన్న తరుణంలో ఆమె మృతి చెందడంతో పట్టణ ప్రజలు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

సత్యవతికి ప్రముఖుల నివాళి

కుంజా సత్యవతి మృతదేహానికి పూలమాలలు వేసి భద్రాచలం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్రావ్, మండల నాయకులు నివాళులర్పించారు. ఆమె కుటుంబ సభ్యులను ఓదార్చి, ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. అంత్యక్రియల్లో అరికెల్ల తిరుపతిరావు, ఎండీ నవాబ్, ఈర్ల భారతి, కేతినేని లలిత, రామాచారి, గంటా కృష్ణ, మదారి, మాజీ ఎంపీటీసీ మానె కమల తదితరులు పాల్గొన్నారు.

చెరుపల్లిలో ఆయుర్వేద శిబిరం

దుమ్ముగూడెం, అక్టోబర్ 16 : మండల పరిధిలోని చెరుపల్లి పంచాయతీ పూజారి గుంపు, కొనబోయినవారిగుంపు గ్రామాల్లో సోమవారం ఉచిత ఆయుర్వేద వైద్యశిబిరం జరిగింది. ఈ శిబిరంలో జ్వరం, కీళ్లవాతం, సంధివాతం, చర్మరోగాలు, గ్యాస్‌ట్రబుల్, కడుపు ఉబ్బరం, కడుపులో మంట, అజీర్ణం, రక్తహీనత, మలబద్ధకం, స్త్రీసంబంధిత వ్యాధులు, అర్శస్సు తదితర వ్యాధులకు డాక్టర్ ఉషారాణి వైద్యపరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఆర్లగూడెం వైద్యసిబ్బంది ఈశ్వరి, ఆశ కార్యకర్త, సుభద్ర పాల్గొన్నారు.

తిరుపతిరావుకు బీఆర్ఎస్ నివాళి

దుమ్ముగూడెం, అక్టోబర్ 16 : మండల పరిధిలోని పాత మారేడుబాక గ్రామానికి చెందిన తెల్లం తిరుపతిరావు సోమవారం అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న జడ్పీటీసీ తెల్లం సీతమ్మ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అన్నె సత్యనారాయణమూర్తి, మండల కార్యదర్శి కణితి రాముడు ఆయన నివాసానికి వెళ్లి భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారివెంట అధికార ప్రతినిధి ఎండి.జానీపాషా, ఉపాధ్యక్షుడు తునికి కామేశ్వరరావు, ఎంపీటీసీలు సోడి తిరుపతిరావు, దామెర్ల శ్రీనివాసరావు, యూత్ కార్యదర్శి జిలకర గంగరాజు, కుర్సం భాస్కర్, జంగిటి రాము, కుర్సం సర్వేశ్వరరావు, మున్నా తదితరులు ఉన్నారు.

కాలేజీల్లో బతుకమ్మ సంబురాలు

అనుబోస్ కాలేజీలో..

కేఎల్ఆర్ కాలేజీలో..

భద్రాచలంలో..

పాల్వంచ, అక్టోబర్ 16 : పట్టణంలోని అనుబోస్ ఇంజినీరింగ్ కాలేజీలో బతుకమ్మ సంబురాలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సంబురాల్లో కళాశాలలోని విద్యార్థినులు, సిబ్బంది అందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు. రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా అలంకరించి ఆటపాటలతో ఉత్సాహంగా, కోలాహలంగా బతుకమ్మ ఆటలు ఆడారు. కళాశాల చైర్మన్ భరత్‌కృష్ణ, కరస్పాండెంట్ అవని, వైస్ ప్రిన్సిపాల్ వెంకన్న, అన్ని విభాగాల అధిపతులు, అధ్యాపకులు పాల్గొని భక్తిశ్రద్ధలతో బతుకమ్మ ఉత్సవం నిర్వహించారు. పాల్వంచలోని కేఎల్ఆర్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో బతుకమ్మ సంబురాలు ఘనంగా నిర్వహించారు. కేఎల్ఆర్ ఫార్మసీ కాలేజీ నుంచి కేఎల్ఆర్ డిగ్రీ, పీజీ కాలేజీలో అమ్మవారి ఊరేగింపు నిర్వహించారు. కేఎల్ఆర్ విద్యాసంస్థల చైర్మన్ నాగమణి, పాల్వంచ పట్టణ ఎస్సై స్వప్న, ట్రాఫిక్ ఎస్సై చంద్రశేఖర్, కేఎల్ఆర్ విద్యాసంస్థల డైరెక్టర్లు కాశీ విశ్వనాథం, మురళీప్రసాద్, ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఫ్యామిలీ డే, బతుకమ్మ వేడుకలకు ఏర్పాట్లు

ఏర్పాట్లను పరిశీలిస్తున్న అధికారులు

రామవరం, అక్టోబర్ 16 : సింగరేణి కొత్తగూడెం ఏరియా రుద్రంపూర్‌లోని ప్రగతివనంలో ఈ నెల 19వ తేదీన ఫ్యామిలీ డే, బతుకమ్మ వేడుకలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ మేరకు సోమవారం ఎస్‌వోటు జీఎం జీవీ కోటిరెడ్డి, ఏజీఎం సివిల్ రామకృష్ణ, ఏరియా వర్క్‌షాప్ ఇంజినీర్ అనిల్, పర్సనల్ మేనేజర్ బి.శివకేశవరావు కలిసి ప్రగతివనంలో జరుగుతున్న పనులను పరిశీలించారు. కార్యక్రమంలో డీవైఎస్ఈ అచ్యుత రామయ్య, సీనియర్ పీవో మజ్జి మురళి, సింగరేణి సేవా సమితి కో ఆర్డినేటర్ సీహెచ్ సాగర్, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

తెల్లం వెంకట్రావుకు సత్కారం

తెల్లం వెంకట్రావు దంపతులను సత్కరిస్తున్న కమిటీ సభ్యులు

భద్రాచలం, అక్టోబర్ 16 : భద్రాచలం పట్టణంలోని మెడికల్ కాలనీలో ఏర్పాటు చేసిన శ్రీదేవి శరన్నవరాత్రి మండపంలో అమ్మవారికి బీఆర్ఎస్ భద్రాచలం ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్రావు దంపతులు సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు వెంకట్రావు దంపతులను శాలువాలతో సత్కరించారు. కమిటీ సభ్యులు ప్రసాదరాజు, బీ రాంప్రసాద్, ఎంవీ రాజు, నరసయ్య, శ్రీరామమూర్తి, మల్లికార్జునరావు, రమేశ్ పాల్గొన్నారు.

వ్యాపారులను కలిసిన తెల్లం..

భద్రాచలం, అక్టోబర్ 16 : భద్రాచలం బీఆర్ఎస్ ఎమ్యెల్యే అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్రావు ప్రచారంలో దూసుకుపోతున్నారు. సోమవారం పట్టణంలోని వ్యాపారులను కలిసి రాబోయే ఎన్నికల్లో సంపూర్ణ మద్దతిచ్చి గెలిపించాలని కోరారు. నాయకులు అరికెల్ల తిరుపతిరావు, ఎండీ నవాబ్, రమాకాంత్, చాట్ల రవికుమార్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అభ్యర్థి వనమాకు అభినందనలు

పాల్వంచ, అక్టోబర్ 16 : కొత్తగూడెం నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థిగా ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావుకు పార్టీ అధినేత కేసీఆర్ బీఫామ్ అందజేసిన సందర్భంగా సోమవారం పాల్వంచ బీఆర్ఎస్ నాయకులు వనమాకు శుభాకాంక్షలు తెలిపారు. సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ వనమా విజయానికి శక్తి వంచన లేకుండా కష్టపడతామని పేర్కొన్నారు. వనమాను కలిసిన వారిలో బీఆర్ఎస్ జిల్లా నాయకుడు దాసరి నాగేశ్వరరావు, ఆత్మ కమిటీ డైరెక్టర్ కాల్వ ప్రకాశ్‌రావు, నరేందర్‌రెడ్డి, కాల్వ రామారావు, వెంకన్న, పుష్పరాజు పాల్గొన్నారు.

సింగరేణి లాభాలవాటా పంపిణీ చేపట్టాలి

ఎన్నికల అధికారికి వినతిపత్రం అందిస్తున్న జనక్ ప్రసాద్

కొత్తగూడెం సింగరేణి, అక్టోబర్ 16 : ఎలక్షన్ కోడ్ పేరుతో ఆపివేసిన సింగరేణి లాభాల వాటా పంపిణీ వెంటనే చేపట్టాలని ఎన్నికల సంఘం అధికారికి ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనక్ ప్రసాద్ వినతిపత్రం అందించారు. ఈ నెల 16వ తేదీ సోమవారం చెల్లించాల్సిన 32శాతం సింగరేణి లాభాల వాటా పంపిణీని ఎలక్షన్‌కోడ్ పేరుతో ఆపివేశారని, వెంటనే చేపట్టాలని కోరారు. ఎన్నికల కోడ్ ప్రకటన కంటే ముందే లాభాల వాటా ప్రకటించారని, ఇప్పుడు నిలిపివేయడం సరికాదన్నారు. సింగరేణి కార్మికుల కష్టాన్ని దృష్టిలో ఉంచుకొని వెంటనే లాభాల వాటాను చెల్లించాలని కోరారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

CHANGE OF NAME

★I, GUGULOTU RAMACHANDRU CHANGED MY NAME AS GUGULOTHU RAMCHANDAR S/o. GUGULOTHU SARVA, R/o. H.NO. 3-47, PANTHULU THANDA, BETHALAPADU, JULURPADU - 507166, BK DIST KMM

WANTED

jobs Apply Now!

★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబీ కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.

NT-320501-All

HMDA అప్రూవ్డ్ ప్లాట్లు

★దసరా స్పెషల్ ఆఫర్! 5 గ్రా గోల్డ్ ఫ్రీ HMDA పరిధిలో ఇప్పుడే ఇల్లు కట్టుకొని ఉండటానికి తక్కువ ధరలోనే రెరా అప్రూవ్డ్ ఓపెన్ ప్లాట్స్ బ్యాంక్ లోన్, స్పాట్ రిజి: 8639545438.

NT-320354

PLOT FOR SALE

★Iconic infra: హైదరాబాద్ HMDA & DTCP అప్రూవ్డ్ లేఅవుట్ ప్లాట్లు @ శ్రీశైలం హైవే కొత్తూరు, సాగర్ హైవే బొంగులూరు, యాచారం & విజయవాడ హైవే లలో. ఫోన్: 9154102338.

KMM-NT-320527

మాగాని పొలం అమ్మబడును

★నాయకన్ గూడెం చెర్వుకింద 5 ఎకరాల మాగాని అమ్మకానికి కలదు. హైవేకి 2వ బిట్టు Cont. No.9848773929 హైవే నుండి దారి కలదు.

NLG-310702

CHANGE OF NAME

I,AVULURI SRINIVAS REDDY S/o. Narayana Reddy, R/o. H.No.3-33/1, Venkatapuram, Yerrupalem Mandal, Khammam District. I have changed my name from Avuluri Srinivas Reddy to Avuluri Srinivasa Reddy and Henceforth he shall be called as AVULURI SRINIVASA REDDY for all purposes.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన లీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.